ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 08, జూన్ 2023

సబ్ ఎడిటర్లు కావలెను

ఇయ్యాల్టి న్యూస్..

ఈ పేపర్ డెయిలీ 8 PMలో పనిచేసేందుకు సబ్ ఎడిటర్లు కావలెను. మీడియా సంస్థల్లో, న్యూస్ వెబ్‌సైట్లలో సబ్ ఎడిటర్లుగా పనిచేసిన అనుభవం ఉండాలి. లోకల్, నేషనల్, ఇంటర్ నేషనల్ అంశాలపై పట్టు కలిగి ఉండాలి. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు ఈ మెయిల్ ramannews9@gmail.comలో గానీ సెల్ నెంబర్ 99491 52838లో గానీ, పూర్తి వివరాలతో కూడిన బయోడేటాలను పంపించగలరు...

ఇట్లు..
మీ ట్రిబుల్ ఆర్ మీడియా



రేపే చేప ప్రసాదం పంపిణీ.. అన్ని ఏర్పాట్లు పూర్తి

2

నైపుణ్యాలు అలవర్చుకుంటే ఉద్యోగాలు అవే వస్తాయి: మంత్రి కేటీఆర్

2

పీజీ ఈసెట్ 2023 ఫలితాలు విడుదల..

2

- అంబర్ పేటలో ధూమ్ ధూంగా చెరువుల పండుగ
- చెరువు కట్టకాడ బతుకమ్మలతో మహిళల ఆటా పాటా
- చియ్య కూరతో దిల్దార్ దావత్
- సీఎం కేసీఆర్ చెరువులకు ఊపిరి పోసిండన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

బతకమ్మ ఆడుతున్న మహిళలు

మస్తు మురిసిన మోహిని చెర్వు...

చెరువుల పండుగ వేదికపై మాట్లాడుతన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 8:
మన మోహిని చెర్వు ఇయ్యాల మస్తు మురిసింది. గ్రామీణ వాతావరణం తలపించే విధంగా చెరువల పండగ ధూమ్ ధాంగా చేశారు. చెరువు కట్ట కాడ బతుకమ్మల ఆటా పాటాతో సందడి చేయగా.. మటన్, చికెన్ తో అక్కడ మస్తు దావత్ చేసింద్రు... వివరాల్లోకి వెళితే....తెలంగాణ దశాబ్ది అవతరణ వేడుకల్లో భాగంగా ఇయ్యాల ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో అంబర్ పేట మోహిని చెర్వు వద్ద చెరువుల పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడారు..దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో మోహిన్ చెర్వు రూపు రేఖలు మారుస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలోని జల వనరులన్నీ జలకళతో కళకళలాడుతున్నాయన్నారు. నీటి పారుదల రంగంలో రాష్ట్రం అద్భుత ప్రగతిని సాధించిందన్నారు. నీటి పారుదల రంగంలో చేపట్టిన కార్యక్రమాల ద్వారా చెరువులకు పునర్జీవం వచ్చిందని, దీంతో సాగు నీటి సమస్యను అధిగమించామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణం, చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం వల్ల అటు వ్యవసాయంతో రైతులు, చెరువులపై ఆదారపడ్డ కులవృత్తులకు పునర్జీవం కల్పించారని కొనియాడారు.సీఎం కేసీఆర్ కు ఉన్న విజన్‌తోనే దేశంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో నెంబర్‌వన్ గా నిలిచింది. నాడు చేపల దిగుమతి చేసుకునే స్థాయి నుంచి నేడు ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి రాష్ట్రంలో మత్స్య సంపద పెరిగిందన్నారు. చెరువులో కోట్లాది ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా గంగపుత్రులు జీవనోపాధి పెరిగిందని పేర్కొన్నారు. అంతరించి పోతున్న కులవృత్తులను కాపాడుకోవడానికి, గ్రామీణ ప్రాంతాలు కళకళలాడేలా రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్ గౌడ్, ఇరిగేషన్ శాఖతో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మమలను మోహిన్ చెర్వులో నిమజ్జనం చేస్తున్న మహిళలు

అజాద్ నగర్ లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్‌తో కలసి డ్రైనేజీ పైప్ లైన్ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

మీకు ఇంకేం కావాలి..?

- రూ.2 కోట్లతో బస్తీలో మౌలిక వసతులు
- అజాద్ నగర్‌ను ఆదర్శ బస్తీగా తీర్చి దిద్దుతా..
- నూతన డ్రైనేజ్ పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 8:
అంబర్ పేట డివిజన్ అజాద్ నగర్ లో రూ. 8 లక్షల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్పాటు చేస్తున్న డ్రైనేజ్ పైప్ లైన్ల పనులను లోకల్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలసి ఇయ్యాల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. అనంతరం బస్తీ వాసులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఎంతో కాలంగా తమ బస్తీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని స్థానికులు ఎమ్మెల్యే విన్నవించగా... అసలు మీకు ఇంకా ఏమి కావాలంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. బస్తీలో పూర్తి స్థాయిలో అభివృద్ధి కావాలని స్థానికులు కోరగా రూ.2 కోట్ల నిధులలో అజాద్ నగర్ ను ఆదర్శ బస్తీగా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇందుకు సంబంధించి పక్కా ప్రణాళికలు రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. అప్పటి జనాభాకు అనుగుణంగా ఉన్న డ్రైనేజీ పైప్ లైన్ తో ఇప్పటి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుండడంతో తీవ్రంగా సమస్య ఉన్న చోట నూతన డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్, సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు , మహిళానాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు,స్థానిక బస్తీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు

బీసీ ఉద్యమ విస్తరణలో భాగంగా పలు రాష్ట్రాల్లో భారీ ప్రదర్శనలు: ఆర్ కృష్ణయ్య

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 8:
చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలంటూ జాతీయ స్థాయిలో జరుగుతున్న ఉద్యమాలలో భాగంగా విశాఖలో ఈనెల 25వ తేదీన పెద్ద ఎత్తున బీసీ గర్జన కార్యక్రమం చేపడుతున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య తెలిపారు. ఇయ్యాల జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంఛార్జ్ కర్రి వేణుమాధవ్ అధ్యక్షతన జరిగిన బీసీ 34 కులాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లయినా 56 శాతం జనాభా గల బీసీల డిమాండ్లు పార్లమెంట్ లో చర్చకు రాకపోవడం బాధాకరమన్నారు. ఈ విషయంపై అన్ని రాజకీయ పార్టీల ఓబీసీ పార్లమెంటు సభ్యులు ఏకతాటిపైకి రావడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. బీసీల ఉద్యమ విస్తరణలో భాగంగా కర్నాటక, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ లో భారీ బహిరంగ సభలు పెట్టి జులైలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.
కర్రివేణు మాధవ్ మాట్లాడుతూ.. ఈ నెల 25న విశాఖపట్నం ఏయు కన్వర్షన్ హాల్లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయిలోని బీసీ నాయకులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు బీసీ ఉద్యమ ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ , అంజి, అనంతయ్య, నందా గోపాల్,సి. రాజేందర్, నాని ముదిరాజు, హరిచంద్ర పితాని, మల్లికార్జున్, చిన్నబాబు, కోలా జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ మైదాన్ల వార్డు ఆఫీసేంద్రా బై

- హన్మంతన్న

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 8:
అంబర్ పేట మున్సిపల్ మైదాన్ల వార్డు ఆఫీసు ఏర్పాటు చేస్తే ఊకునేదే లేదని మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు హెచ్చరించిండు..మున్సిపల్ మైదానానికి వచ్చిన ఆయన మాట్లాడుతూ..క్రీడా క్రీడాకారుల కోసం కేటాయించిన మైదానంలో జీహెచ్ఎంసీ అధికారులు వార్డు కార్యాలయాన్ని ఇలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించిండు.. క్రీడాకారులు ఇబ్బందులు పడుతారని వార్డు ఆఫీసును ఇంకో చోట కట్టుకోవాలని సూచించిండు.. మాజీ కార్పొరేటర్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్ , సద్గురు. ధనంజయ్ , శంకర్ గౌడ్, జి. లక్ష్మణ్ గౌడ్, రమేష్ గౌడ్, రజినీకాంత్ , వై .సందీప్, రాఘవ. తదితరులు వీహెచ్ వెంట ఉన్నరు.

మాకూ రూ.లక్ష సాయం

పథకం వర్తింప జేయాలి

సీఎం కేసీఆర్‌కు తెలంగాణ వంజరి సేవా సంఘం విజ్ఞప్తి

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 8:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన చేతివృత్తులు, కులవృత్తులు కలిగిన కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయ పథకాన్ని వంజరి కులస్తులకు కూడా వర్తింపచేయాలని అఖిలభారత వంజరి సేవ సంఘం, తెలంగాణ వంజరి సేవా సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి సంయుక్త విజ్ఞప్తి చేసింది.ఈ మేరకు ఆ సంఘం జాతీయ సీనియర్ ఉపాధ్యక్షులు సాల్వేరు కృష్ణ వంజరి, అధ్యక్షులు ఎదుగని శంకర్ నారాయణ, ప్రధాన కార్యదర్శి దాత్రిక ధర్మరాజు, ఉపాధ్యక్షులు పిట్టల అంజయ్య , ఎదగని హరినాథ్, కార్యదర్శులు ఎదుగని రామకృష్ణ, లండేరి శ్రీనివాస్, వాలేరు రామకృష్ణ, కె సూర్యనారాయణ తదితరులు విజ్ఞప్తి చేశారు.

ఇయ్యాల నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. వ్యవసాయం, పశుపోషణ, పశు వర్ధకం, వ్యవసాయ ఆధారిత పనులను ముఖ్యవృత్తిగా చేసుకొని జీవనం కొనసాగిస్తున్న వంజరి కులస్తులను ఆదుకోవడానికి వ్యవసాయ వ్యవసాయేతర పనిముట్లు కొనుగోలు చేయడానికి రూ.లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు . గత 75 ఏండ్ల స్వాతంత్ర కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వంజరి కులస్తులకు ఎటువంటి పథకాలను ప్రకటించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని రంగాల్లో వెనుక బడి ఉన్నవంజరి కులానికి కొత్త పథకం వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.

నైపుణ్యాలు అలవర్చుకుంటే ఉద్యోగాలు అవే వస్తాయి: మంత్రి కేటీఆర్

ఇయ్యాలి న్యూస్, మహబూబ్ నగర్, జూన్ 8: నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకున్న యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. విద్యార్థులు నైపుణ్యాలు అలవర్చుకుంటే ఉద్యోగాలు వాటంతట అవే వస్తాయని వ్యాఖ్యానించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నేర్చుకున్న నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకోవాల్సిన బాధ్యత యువతపైనే ఉంటుందని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో నిర్మించనున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు ఆయన భూమి పూజ చేశారు.

తెలంగాణలో సివిల్ సర్వీసెస్‌కు ఫ్రీ కోచింగ్...

జులై 7 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు

ఇయ్యాలి న్యూస్, హైదరాబాద్, జూన్ 8: యూపీఎస్సీ నిర్వహించే ప్రతిష్టాత్మక సివిల్ సర్వీస్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా ఎంతో డిమాండ్ ఉంది. అఖిల భారత సర్వీసుల్లో కొలువులు సొంతం చేసుకోవడానికి ఏటా లక్షలాది మంది పోటీపడుతుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో అభ్యర్థులకు ఆశ ఉన్న స్తోమతలేక వెనుకబడిపోతున్నారు. సరైన శిక్షణ, అందుబాటులో పుస్తకాలు, మెటీరియల్ లేకపోవడం వల్ల తమ ఆశలను గొంతులోనే నొక్కేసుకుంటున్నారు. ఇటువంటి వారి పాలిట వరంలా తెలంగాణ సర్కార్ తాజాగా కీలక ప్రకటన చేసింది. రాజేంద్రనగర్‌లోని ఎస్టీ స్టడీ సర్కిల్‌లో రెసిడెన్షియల్ విధానంలో సివిల్ సర్వీసెస్ శిక్షణ-2023 కోసం ప్రవేశానికి జూన్ 9 నుంచి జులై 7 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమశాఖ కమిషనర్ క్రిస్టీనా ఓ ప్రకటనలో తెలిపారు. కుటుంబ వార్షికాదాయం రూ.3 లక్షల్లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ అభ్యర్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

సివిల్స్‌లో తొలి దశ అయిన సీశాట్-2024 పరీక్ష రాసేందుకు అన్ని అర్హతలు కలిగి ఉన్నవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఎవరైనా తెలంగాణ ఎస్టీ స్టడీసర్కిల్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.

జమ్ముకశ్మీర్‌లో తిరుపతి బాలాజీ ఆలయం, ప్రారంభించిన అమిత్‌షా, జి.కిషన్ రెడ్డి

ఇయ్యాలి న్యూస్, హైదరాబాద్, జూన్ 8: జమ్ము కశ్మీర్‌లోని మజీన్ ప్రాంతంలో నిర్మించిన తిరుపతి బాలాజీ ఆలయాన్ని కేంద్రహోం మంత్రి అమిత్‌షా వర్చువల్‌గా ప్రారంభించారు. భక్తుల సందర్శనకు ఆలయ తలుపులు తెరిచారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పర్యాటక మంత్రి జి కిషన్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రి జితేంద్ర సింగ్, జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా పాల్గొన్నారు. అమిత్‌షా మాత్రం వర్చువల్‌గా హాజరై...ఆలయాన్ని ప్రారంభించారు. 62 ఎకరాల్లో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఇందుకోసం రూ.25 కోట్లు ఖర్చు పెట్టారు. రెండేళ్లలో ఈ నిర్మాణం పూర్తైంది. జమ్ములోనే ఇది అతి పెద్ద ఆలయంగా రికార్డుకెక్కింది. ఈ ఆలయంతో కశ్మీర్ పర్యాటక రంగం మరింత బలోపేతం అవుతుందని కేంద్రం భావిస్తోంది. జమ్ముకి 10 కిలోమీటర్ల దూరంలో ఉంది ఈ టెంపుల్. ఈ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రులు కీలక వ్యాఖ్యలు



చేశారు. ఈ చొరవ చూపించిన తిరుమల తిరుపతి దేవస్థానంని అభినందించారు. కేవలం ఆలయాలు కట్టడమే కాకుండా, మత మార్పిడిలనూ టీటీడీ అడ్డుకుంటోందని ప్రశంసించారు. ఒక్క ఏపీలోనే

కాకుండా టీటీడీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పలుచోట్ల ఆలయాలు నిర్మించారు. హైదరాబాద్, చెన్నై, కన్యాకుమారి, ఢిల్లీ, భువనేశ్వర్‌లలో ఈ టెంపుల్స్ ఉన్నాయి. తిరుపతిలో ఎలాంటి వ్యవస్థ అయితే ఉందో...అదే కశ్మీర్‌లోని ఆలయానికీ వర్తిస్తుందని అధికారులు వెల్లడించారు. ఈ ఆలయానికి సమీపంలోనే మాతా వైష్ణోదేవి ఆలయం ఉంది.

రేపు సీఎం మంచిర్యాల టూర్..

ఇయ్యాలి న్యూస్, హైదరాబాద్, జూన్ 8: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సీఎం కేసీఆర్ రేపు మంచిర్యాల జిల్లాలో పర్యటించనున్నారు. నూతన కలెక్టరేట్ భవనంతో పాటు జిల్లా పార్టీ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు.

అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ప్రసంగిస్తారు. కేసీఆర్ సభకు భారీగా జనసమీకరణ చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నిస్తున్నాయి. సభ ఏర్పాట్లను జిల్లా ఎమ్మెల్యేలు, అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసిన హీరో శర్వానంద్

ఇయ్యాలి న్యూస్, హైదరాబాద్, జూన్ 8: టాలీవుడ్ యంగ్ హీరో శర్వానంద్ సీఎం కేసీఆర్‌ను ప్రగతి భవన్‌లో కలిశారు. 2023 జూన్ 9 శుక్రవారం రోజున హైదరాబాద్‌లో నిర్వహించే తన పెళ్లి రిసెప్షన్‌కు హాజరు కావాలని శర్వానంద్ సీఎంను ఆహ్వానించారు. శర్వానంద్ ను ఆప్యాయంగా పలకరించిన సీఎం.. అతనికి పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. శర్వానంద్ రిసెప్షన్ హైదరాబాద్‌లోని కన్వెన్షన్ ఫెసిలిటీలో జరగనుంది. శర్వానంద్ ఇటీవల జైపూర్‌లోని ఓ లగ్జరీ ప్యాలెస్ హోటల్‌లో రక్షితారెడ్డిని పెళ్లి చేసుకున్నాడు. ఈ వివాహ వేడుకకు అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు మాత్రమే హాజరయ్యారు, రక్షితారెడ్డి ఎవరో కాదు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి మనవరాలు. గతంలో కేసీఆర్, బొజ్జల టీడీపీలో కలిసి పనిచేశారు,

ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు రాగిజావా : మంత్రి సబిత

ఇయ్యాలి న్యూస్, హైదరాబాద్, జూన్ 8: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారంగా రాగిజావా ఇవ్వనున్నట్లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈ నెల 20న విద్యా దినోత్సవం రోజున కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ప్రతి రోజూ ప్రార్థనా సమయానికి ముందు విద్యార్థులకు 250 మిల్లీ లీటర్ల రాగిజావను అందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 28,606 ప్రభుత్వ పాఠశాలల్లోని 25.26లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. సచివాలయంలోని కార్యాలయంలో విద్యాశాఖ పనితీరుపై మంత్రి సమీక్షించారు. జూన్ 20న నిర్వహించే తెలంగాణ విద్యా దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 'మన ఊరు -మన బడి', 'మన బస్తీ - మన బడి' కింద సకల వసతులతో ఆధునికీకరించిన వెయ్యి ప్రభుత్వ పాఠశాలలకు మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవం చేస్తారని చెప్పారు. రాష్ట్రంలోని ఒకటి నుంచి 5వ తరగతి చదువుతున్న 16.27లక్షల మందికిపైగా విద్యార్థులకు మూడేసి చొప్పున వర్క్ బుక్స్, ఆరు నుంచి 10వ తరగతి చదువుతున్న 12.39 లక్షల మంది విద్యార్థులకు సబ్జెక్టు ఒక్కో నోట్ పుస్తకం చొప్పున అందించనున్నట్లు పేర్కొన్నారు.

పీజీ ఈసెట్ 2023 ఫలితాలు విడుదల..

ఇయ్యాలి న్యూస్, హైదరాబాద్, జూన్ 8: తెలంగాణలో పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పీజీ ఈసెట్)-2023 ఫలితాలు వెలువడ్డాయి. 2023 జూన్ 08 ఇయ్యాల మధ్యాహ్నం 3.30గంటలకు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి విడుదల ఫలితాలను విడుదల చేశారు. విద్యార్థులు ఫలితాలను ఈ లింక్ ఓపెన్ చేసి చూసుకోవచ్చు. 19 విభాగాల్లో 13 వేల 981 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

2023-24 విద్యా సంవత్సరంలో విశ్వవిద్యాలయాలు, అఫిలియేటెడ్ ఇంజినీరింగ్ / ఫార్మసీ/ఆర్కిటెక్చర్ కళాశాలల్లో ఫుల్‌టైం ఎంఈ, ఎంటెక్, ఎం.ఫార్మసీ, ఎం.ఆర్క్ కోర్సుల్లో ప్రవేశాల కోసం JNTU పీజీఈసెట్ 2023 పరీక్షను నిర్వహించింది. ఈ ఏడాది మే 29 నుంచి జూన్ 1వరకు ఆన్‌లైన్ విధానంలో ప్రవేశ పరీక్ష జరిగింది. పరీక్షకు 16,563 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా దాదాపు 14,882 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో పిళ్లైకు నిరాశ..

బెయిల్ పిటిషన్ తిరస్కరణ

ఇయ్యాలి న్యూస్, హైదరాబాద్, జూన్ 8: ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరుణ్ రామచంద్ర పిళ్లై బెయిల్ పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. ఢిల్లీ లిక్కర్ స్కాం, మనీ ల్యాండరింగ్ కేసులో మార్చి 6వ తేదీన పిళ్లై అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. తాను కవిత ప్రతినిధిని కాదని, లిక్కర్ పాలసీ రూపకల్పనతో తనకు ఎలాంటి సంబంధం లేదని, ముడుపుల వ్యవహారాలు సహా పెట్టుబడుల అంశాలపై రౌస్ అవెన్యూ కోర్టు పిళ్లై వాదనలను పరిగణలోకి తీసుకోలేదు.

పిళ్లై బెయిల్ పిటిషన్ ను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) వ్యతిరేకించింది. లిక్కర్ పాలసీ ద్వారా స్కామ్ జరిగిందని, అరుణ్ పిళ్లై సౌత్ గ్రూప్ లో కీలక వ్యక్తి అని ఈడీ పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ వ్యాపారంలో అరుణ్ పిళ్లై కీలక పాత్ర పోషించారని, ఎమ్మెల్సీ కవిత ప్రతినిధిగా అరుణ్ పిళ్లై వ్యవహరించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చింది. అరుణ్ పిళ్లై, బుచ్చిబాబు లిక్కర్ వ్యాపారంలో లాభాలతో భూములు కొన్నారని తెలిపింది. ఈడీ వాదనలను రౌస్ అవెన్యూ కోర్టు పరిగణలోకి తీసుకుంది.

కాంగ్రెస్ హయాంలో అభివృద్ధి శూన్యం

- మంత్రి హరీశ్ రావు

ఇయ్యాలి న్యూస్, జహీరాబాద్, జూన్ 8: కాంగ్రెస్ పార్టీ హయాంలో అభివృద్ధి శూన్యమని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో మూడు రోజులకు ఒకసారి తాగునీరు వస్తున్నాయని తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఆరెకటిక సంఘం నూతన భవనానికి మంత్రి హరీశ్ రావు శంకుస్థాపన చేశారు.

అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ.. ప్రజల మీద ప్రేమతో తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాలను తీసుకొచ్చామని తెలిపారు. గతంలో జహీరాబాద్‌లో ట్యాంకర్లతో తాగు నీరు ఇచచేవారని.. కానీ సీఎం కేసీఆర్ ఆలోచనతో ఇంటింటికీ నల్లాలు పెట్టి నీళ్లు ఇస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుత్రుల్లో కార్పొరేట్ స్థాయి వసతులు కల్పించి మెరుగైన వైద్యం అందిస్తున్నాని చెప్పారు. జహీరాబాద్‌లో 50 పడకల ఎంసీ హెచ్ హాస్పిటల్ నిర్మిస్తున్నామని అన్నారు. ఈ నెల 14వ తేదీ నుంచి గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. త్వరలోనే జహీరాబాద్‌లో 700 డబుల్ బెడ్‌రూం ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అన్నారు. సొంత జాగా ఉన్న వారికి ఇండ్ల నిర్మాణం కోసం రూ.3లక్షలు లబ్ధిదారుల ఖాతాలో వేయబోతున్నామన్నారు. అదే కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రజలకు చేసిందేమీ లేదని మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ఆ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో రూ.600 పింఛన్ ఇస్తున్నారని.. తెలంగాణలో మాదిరిగా రూ.2వేల పింఛన్ ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. 24 గంటల కరెంట్ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని నిలదీశారు.

రేపే చేప ప్రసాదం పంపిణీ.. అన్ని ఏర్పాట్లు పూర్తి

ఇయ్యాలి న్యూస్, హైదరాబాద్, జూన్ 8: రేపు 9వ తేదీన మృగశిర కార్తె సందర్భంగా నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉదయం 8.00 గంటల నుంచి చేపప్రసాదం పంపిణీ చేయనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ చేప ప్రసాదం పంపిణీకి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు.ఈ చేప ప్రసాదం కోసం రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి లక్షలాది మంది వస్తుంటారని చెప్పారు. సాధారణ ప్రజలు, వృద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లలకు వేరు వేరుగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి చేప ప్రసాదం పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి తెలిపారు.

చెరువుల పండుగలో ఆసక్తికర సన్నివేశం.. సరదాగా చేపలు పట్టిన మంత్రి

ఇయ్యాలి న్యూస్, జూన్ 8: మంత్రులందు ఈ మంత్రి స్టైలే వేరయ.. జనంలో ఉండటం.. జనంతో ఉండటం ఆయనకు చాలా ఇష్టం.. అందుకే.. దారివెంట పోతుంటే ఎవరైనా కనిపిస్తే చాలు.. తన వాహనాన్ని ఆపి మరీ పలకరిస్తారు. కొన్ని కొన్ని సందర్భాల్లో తాను సైతం చిన్నపిల్లాడిలా మారి.. వారితో సరదాగా కాలక్షేపం చేస్తారు. ఎవరా? అని ఆలోచిస్తున్నారా? ఇంకెవరు.. మన తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఆయన ప్రకృతి ప్రేమికులు.. మట్టి మనుషులతో ఇట్టే మమేకం అయ్యే గుణం ఆయన సొంతం.

అవును, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్టైలే వేరు. జనంతో ఇట్టే కలిసిపోయే ఆయన..మృగశిర కార్తె సందర్భంగా చేపలు పట్టారు. జనగామజిల్లా కొడకండ్ల మండలంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యటించారు. రంగాపురం గ్రామంలో కొందరు ముదిరాజ్ కులస్థులతో కలిసి ఆయన చెరువుల పండుగలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం వలవేసి చేపలు సరదగా చేపలు పట్టారు.(రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. ఉచితంగా చేప పిల్లల పంపిణీ, వలలు, మత్స్యకార భవనాలను నిర్మిస్తోందన్నారు. కులవృత్తులవారికి చేయూత నిస్తోందన్నారు. దయాకర్‌రావు.

న్యూయార్క్ సిటీని పొగ కమ్మేసింది...

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 8: మెరికాలోని న్యూయార్క్ నగరాన్ని పొగ కమ్మేసింది. . కెనడాలోని కార్చిచ్చు వల్ల న్యూయార్క్ సిటీలో ఆకాశం అంతా పొగతో నిండి పోయింది. గాలి నాణ్యత అత్యంత దారుణంగా పడి పోయింది. దీంతో ఈ పొల్యూషన్ వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. ఈ క్రమంలో ప్రజలు ఔట్ డోర్ ప్రయాణాలు రద్దు చేసుకోవాలని ప్రభుత్వం సూచనలు చేసింది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లే సమయంలో తప్పకుండా మాస్కులు ధరించాలని ప్రభుత్వం సూచనలు చేసింది.

తెల్లారితే పెండ్లి.. ఉక్కపోతగా ఉందని మేడపై పడుకున్న వరుడు.. అంతలోనే..?

ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, జూన్ 8: పెళ్లి బజాలతో సంతోషంగా ఉండాల్సిన పెళ్లింట విషాదం నిండింది. మరికాసేపట్లో పెళ్లి పీటలు ఎక్కాల్సిన నవ వరుడు అనంతలోకాలకు వెళ్లిపోయాడు. ఇంతకీ ఏం జరిగిందంటే. విజయనగరం జిల్లా రాజంకి చెందిన సూర్యరావుకు ఇటీవల వివాహం నిశ్చయమైంది. ఇయ్యాల గురువారం అర్ధ రాత్రి 12.55 గంటలకు ముహూర్తం ఖరారు చేశారు. అయితే రాత్రి ఇంట్లో ఉక్కపోతగా ఉందని భావించిన సూర్యరావు మేడపై పడుకుందామని వెళ్లాడు.
అయితే అంతలోనే గాడ నిద్రలోకి జారుకున్నాడు. డాబాకు రెయిలింగ్ లేకపోవడంతో నిద్ర మత్తులో దొర్లిన సూర్యరావు మేడపై నుంచి కింద పడిపోయాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్రంగా గాయాలబారిన పడిన సూర్యరావు ఆసుపత్రికి చేరుకునేలోపే మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. మరికాసేపట్లో పెళ్లి కొడుకుగా పెళ్లి పీటలు ఎక్కాల్సిన వ్యక్తి, అంతలోనే విగతజీవిగా మారడంతో విషాదం నెలకొంది.

వీడికి పిచ్చి ముదిరింది....

ఏకంగా మొసలి నోట్లోనే తలపెట్టిండు.. సీన్ కట్ చేస్తే.!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 8: రోజూ సోషల్ మీడియాలో ఎన్నో రకాల వైరల్ వీడియోలు హల్చల్ చేస్తుంటాయి. అందులో కొన్ని నవ్వు

తెప్పిస్తే.. ఇంకొన్ని భయాన్ని పరిచయం చేస్తాయి. మరి కొన్ని అయితే వావ్ అనిపించేలా ఉంటాయి. ఇక జంతువులకు సంబంధిం చిన వీడియోలైతే నెట్టింట కోకొల్లలు. తాజాగా ఆ కోవకు చెందిన ఓ వీడియో ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారింది. అదేంటో చూసేద్దామా..
వైరల్ వీడియో ప్రకారం.. సర్కస్‌లో ఓ వ్యక్తి మొసలితో కొన్ని విన్యాసాలు చేస్తున్నట్లు మీరు చూడవచ్చు. మొసలి నోరు తెరుచుకుని ఉండగా.. ఏకంగా దాని నోట్లోకే తలపెట్టేస్తాడు ఆ వ్యక్తి. ఒక మూడు సెకన్లు.. ఆ వ్యక్తి మొసలి నోట్లో తలపెట్టి.. బయటకు వస్తాడు. బహుశా..! ఆ మొసలి లంచ్ బ్రేక్‌లో ఉన్నట్లుంది. అందుకే అతడికి ఎలాంటి హాని చేయదు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. దీనిపై నెటిజన్లు వరుసపెట్టి కామెంట్స్‌తో హోరెత్తిస్తున్నారు. క్రూర జంతువులతో ఆటలు ఆడొద్దని కొందరు కామెంట్ చేస్తే.. మరికొందరు అనవసరంగా ప్రమాదానికి ఎదురెళ్లుతున్నావ్ అంటూ మండిపడ్డారు.

ప్రముఖ డీడీ తొలితొరం యాంకర్ గీతాంజలి అయ్యర్ కన్నుమూత..!

ప్రముఖుల సంతాపం

ఇయ్యాల్టి న్యూస్, న్యూఢిల్లీ, జూన్ 8: ప్రముఖ దూరదర్శన్ యాంకర్ గీతాంజలి అయ్యర్ (70) కన్నుమూశారు. నేషనల్ బ్రాడ్‌కాస్టర్ దూరదర్శన్‌లో తొలితరం మహిళా ఇంగ్లిష్ న్యూస్ యాంకర్లలో ఒకరుగా ఆమె ప్రసిద్ధి. గతకొంతకాలంగా పార్కిన్సన్స్ వ్యాధితో గీతాంజలి బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆరోగ్యం క్షీణించి ఆమె బుధవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపట్ల కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలిపారు. దూరదర్శన్‌కు ఆమె చేసిన సేవలను కొనియాడారు. గీతాంజలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా అవార్డు విన్నింగ్ యాంకర్ అయిన గీతాంజలి దూరదర్శన్ , ఆల్ ఇండియా రేడియోలో మొదటి ఇంగ్లిష్ న్యూస్ యాంకర్‌గా పనిచేశారు. కోల్‌కతాలోని లొరెటో కాలేజీలో గీతాంజలి గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. ఆ తర్వాత 1971లో దూరదర్శన్‌లో చేరారు. నాలుగు సార్లు ఉత్తమ యాంకర్‌గా అవార్డు. మీడియా రంగంలో ఆమె అందించిన అత్యుత్తమ సేవలకు గానూ 1989లో ఇందిరా గాంధీ ప్రియదర్శిని అవార్డును కూడా గెలుపొందారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా నుండి డిప్లొమా హోల్డర్ అయిన అయ్యర్ అనేక వాణిజ్య ప్రకటనల్లోనూ కనిపించారు. వరల్డ్ వైల్డ్‌లైఫ్ ఫండ్ లోనూ పనిచేశారు. 30 ఏళ్ల పాటు సుదీర్ఘ సేవలు అందించిన గీతాంజలి మృతి పట్ల పలువురు ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. దూరదర్శన్‌లో కెరీర్ ముగిశాక, కార్పొరేట్ రంగం వైపు అడుగులు వేశారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీలో పని చేశారు. ఖాందాన్ అనే సీరియల్‌లోనూ నటించారు. గీతాంజలి అయ్యర్‌కు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

అత్తింట్లోకి కొత్త పెళ్లికూతురు.. వెంట ఏం తెచ్చిందో తెలుస్తే షాక్ ?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 8: పుట్టింటి నుంచి అత్తారింటికి వెళ్లేటప్పుడు నవ వధువు తను ఎంతో సెంటిమెంట్‌గా చూసుకునే వస్తువులను, వ్యక్తుల ఫోటోలను వెంటతీసుకెళ్తుంది. కానీ, ఇక్కడ ఓ నవ వధువు తనెంతో ప్రేమగా పెంచుకున్న ఎద్దును తనవెంట అత్తారింటికి తీసుకొని వెళ్లింది. ఈ ఘటన తమిళనాడులోని మధురైలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. మధురై జిల్లా అల్లంగనల్లూరుకు చెందిన శివప్రియ ఓ ఎద్దును పెంచుకుంటోంది. శివప్రియ పుట్టినప్పుడే ఆ ఎద్దు కూడా పుట్టడంతో వారిద్దరి మధ్యా మంచి అనుబంధం ఏర్పడింది. చిన్నప్పటినుంచి ఇద్దరూ కలిసి పెరిగారు. శివప్రియ ఏం చెబితే అది చేస్తుంది ఆ ఎద్దు. శివప్రియ ఎక్కడికి వెళ్తే అక్కడికి తనూ వెళ్తుంది. ఇలా ఉండగా శివప్రియకు యుక్తవయస్సు రావడంతో ఆమె తల్లిదండ్రులు వివాహం నిశ్చయం చేశారు. ఇటీవలే పెళ్లి కూడా జరిపించారు. ఆ ఎద్దుకూడా పెళ్లికి హాజరైంది.

లవర్‌ను చంపిండు.. ముక్కలు చేసిండు .. కుక్కర్‌ల ఉడికించిండు....?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 8: ముంబాయి సమీపంలోని థానేలో దారుణం జరిగింది. సహజీవనం చేస్తున్న ప్రియురాలిని అతి దారుణంగా నరికి చంపిన లవర్ అంతే గాకుండా మృతదేహాన్ని ముక్కముక్కలుగా చేసి ఫ్రెషర్ కుక్కర్ లో ఉడక బెట్టిండు. కాగా ..ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు బాధితురాలిని సరస్వతి వైద్య (32)గా గుర్తించారు. మీరారోడ్‌లోని గీతా నగర్ ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో సరస్వతి అనే మహిళ.. 56 ఏళ్ల మనోజ్ సాహ్నితో కలిసి 3 సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్నారు. ఫ్లాట్ నుంచి వాసన వస్తుందని అపార్ట్ మెంట్ వాసులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి వెళ్లారు. అక్కడ కుళ్లిపోయి ముక్కముక్కలుగా ఉన్న మృతదేహాన్ని గుర్తించిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశామని చెప్పారు.
ఇద్దరు తరచూ గొడవలు పడుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.
బోరివాలలో చిన్న దుకాణంలో పనిచేస్తున్న మనోజ్ సరస్వతీ మృతదేహాన్ని చెట్టు కట్టర్‌తో నరికి ఆమె శరీరాన్ని ముక్కముక్కలుగా చేసి కుక్కర్‌లో ఉడకబెట్టారని ముంబై పోలీసులు చెప్పారు.
కుళ్లిపోయిన మృతదేహాన్ని బట్టి హత్య జూన్ 4 న జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కొన్ని ముక్కలు కనిపించకుండా పోయాయని, వాటిని వేరే ప్రాంతాల్లో పడేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు తదుపరి విచారణను కొనసాగిస్తున్నామని తెలిపారు.

కూల్ కబర్..... రుతుపవనాలు వచ్చేశాయ్

ఇయ్యాల్టి న్యూస్, వెదర్ , జూన్ 8: ఎండవేడిమితో అల్లాడిపోయిన ప్రజలకు కూల్ కబర్ అందింది. ఎట్టకేలకు నైరుతి రుతుపవనాలు భారత్‌లోకి ప్రవేవించాయి. అనుకూల పరిస్థితుల నేపథ్యంలో నైరుతి రుతుపవనాలు రేపు 9న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. గతేడాదితో పోలిస్తే ఈసారి రుతుపవనాల రాకలో వారానికిపైగా జాప్యం జరిగింది. గతేడాది జూన్ 1నే నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకగా.. ఈ ఏడాది ఆ తేదీ నాటికి కనీసం శ్రీలంకను కూడా దాటలేదు. వాతావరణ మార్పుల కారణంగా ఈ సారి రుతుపవనాల రాక ఆలస్యమైనట్టుగా వాతావరణ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం లక్షద్వీప్, కేరళ ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు విస్తరించినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.
రుతుపవనాల రాక ప్రభావంతో కేరళలో గత 24 గంటల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న 48 గంటల్లో ఇవి కేరళలోని మిగతా ప్రాంతాలతో పాటు కర్ణాటక, తమిళనాడు మీదుగా కదిలేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు ఐఎండీ పేర్కొంది. గంటకు 19 నాట్ల వేగంతో పశ్చిమ గాలులు వీస్తున్నట్లు ఐఎండీ తెలిపింది. అయితే తొలి వారంలో మోస్తరు వర్షాలు పడే అవకాశమున్నట్లు వెల్లడించింది.

యూజీసీ నెట్ జూన్-2023 పరీక్ష తేదీ విడుదల..

త్వరలో హాల్ టికెట్లు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 8: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ జూన్ 2023 (యూజీసీ- నెట్) పరీక్ష నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. జూనియర్ రిసెర్చి ఫెలోషిప్, విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీపడేందుకు జేఆర్ఎఫ్ కమ్ నెట్ అర్హతకు నిర్వహించే ఫేజ్-1కు సంబంధించిన పరీక్ష తేదీలను ఎన్టీఏ తాజాగా వెల్లడించింది. యూజీసీ నెట్ ఫేజ్-1 పరీక్షలు జూన్ 13 నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు ఎన్టీఏ తెల్పింది. ఆయా తేదీల్లో సబ్జెక్టుల వారీగా పరీక్షలను నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఇందుకు సంబంధించిన అడ్మిట్ కార్డులు విడుదల కానున్నాయి.
కాగా ఏటా ఈ పరీక్షను రెండు సార్లు నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. అడల్ట్ ఎడ్యుకేషన్, ఆంథ్రోపాలజీ, అరబ్ కల్చర్ అండ్ ఇస్లామిక్ స్టడీస్, అరబిక్, ఆర్కియాలజీ, అస్సామీ, బెంగాలీ, బోడో, బౌద్ధ, జైన, చైనీస్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్, క్రిమినాలజీ వంటి దాదాపు 83 సబ్జెక్టులకు ఆన్‌లైన్ విధానంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పరీక్ష నిర్వహిస్తుంది.

వెరీ గుడ్ న్యూస్..

తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 8: వెరీ వెరీ గుడ్ న్యూస్ చెప్పబోతున్నాయి ఆయిల్ కంపెనీలు. ఏడాది కాలంలో స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ రేట్లలో మళ్లీ కదలిక రాబోతుంది. ప్రస్తుతం



ఉన్న ధరలను తగ్గించాలని ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయించాయి. ఈ నిర్ణయంతో.. త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గనున్నాయి. దీనికి కారణం లేకపోలేదు. కొన్నాళ్లుగా ఆయిల్ కంపెనీలు నష్టాల్లో ఉన్నాయి. ఇప్పుడిప్పుడే లాభాల్లోకి వస్తున్నాయి. ఇటీవల ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో ఆయిల్ కంపెనీల్లో గణనీయమైన ఆదాయం పొందాయి. నష్టాలు భారీగా తగ్గినట్లు ప్రకటించాయి. ఈ క్రమం లోనే.. ఆయిల్ కంపెనీలకు వస్తున్న లాభాలను దృష్టిలో పెట్టుకుని.. పెట్రోల్, డీజిల్ రేట్లను తగ్గించాలని నిర్ణయించాయి.
కాగా..ప్రస్తుతం హైదరాబాద్ లో లీటర్ పెట్రోల్ 109 రూపాయల 66 పైసలుగా ఉంటే.. డీజిల్ లీటర్ 97 రూపాయల 82 పైసలుగా ఉంది. 2022, మే 22వ తేదీ నుంచి ఈ ధరల్లో మార్పు లేదు. అంతకు ముందు అయితే రోజువారీ మార్పులు జరుగుతూ ఉండేవి. అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా.. ప్రతిరోజూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరగటం, తగ్గటం ఉండేది. ఏడాది కాలంలో స్థిరంగా ఉన్నాయి ధరలు. అంతర్జాతీయ చమురు ధరలతో సంబంధం లేకుండా.. ఆయిల్ కంపెనీలు ధరలను మార్చలేదు.

రేపట్నంచే సెక్స్ ఛాంపియన్‌షిప్... అసలు కథేంది...!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 8: స్వీడన్ దేశంలో సెక్స్‌ను ఒక గేమ్‌గా గుర్తించిందని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కేటరిగీ ఏర్పాటు చేసి టోర్నమెంట్‌ను నిర్వహిస్తోందంటూ ప్రపంచం మొత్తం సెన్సేషన్ క్రియేట్ అయ్యింది. అయితే, ఇది నిజమా? కాదా ? అనేది ఎవరూ ఆలోచించకుండానే సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ చేశారు. మరి నిజమేంటో ఇప్పుడు తెలుసుకుందాం..
భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా అనేక వార్తా సంస్థలు ఇటీవల 'యూరోపియన్ సెక్స్ ఛాంపియన్‌షిప్‌కు స్వీడన్ ఆతిథ్యం ఇవ్వనుంది' అనే శీర్షికన పెద్ద ఎత్తున వార్తలు ప్రసారం చేశాయి. స్వీడన్ సెక్స్‌ను ఒక అధికారిక క్రీడగా గుర్తించిందని, అందులో ఎవరు బెస్ట్ అని నిర్ణయించేందుకు ఏకంగా టోర్నమెంట్ నిర్వహిస్తోందంటూ ప్రకటన సోషల్ మీడియాలో సర్క్యులేట్ అయ్యింది. పోటీదారులు ఆరు గంటల వరకు జరిగే రోజువారీ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.
ఇక గ్రీక్ పోర్టల్ టోర్నమెంట్‌లో గ్రీక్ పోటీదారుల భాగస్వామ్యాన్ని కూడా ప్రస్తావించింది. ఒక ప్రసిద్ధ దక్షిణాఫ్రికా మీడియా హౌస్, నైజీరియన్ వెబ్‌సైట్ కూడా ఈ కథనాన్ని పబ్లిష్ చేశాయి. ఈ వార్తతో భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలు షాక్ అయ్యారు. కొంతమంది ఇదేం ఖర్మరా బాబూ అని కూడా ఫీలయ్యారు. స్వీడన్ అధికారికంగా సెక్స్‌ను ఒక క్రీడగా గుర్తించిందని. అక్కడి కాలమానం ప్రకారం,, రేపు 8న మొదటి సెక్స్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే, సోషల్ మీడియాలో

వైరల్ అవుతున్న ఈ వార్తను స్వీడిష్ స్పోర్ట్స్ బాడీ ఖండించింది. తాము అలాంటి టోర్నమెంట్ ఏదీ నిర్వహించడం లేదని క్లారిటీ ఇచ్చింది. సెక్స్ ఛాంపియన్‌షిప్ వార్తలు అవాస్తవమని ఫ్యాక్ట్ చెక్ నిరూపించింది. స్వీడిష్ స్పోర్ట్స్ కాన్ఫెడరేషన్ ప్రతినిధి అన్నా సెట్జ్‌మాన్ స్టాక్‌హోమ్‌లో ఒక ప్రకటనలో తెలిపారు. 'ఈ సమాచారం అంతా తప్పు, స్వీడన్, స్వీడిష్ క్రీడల గురించి కొన్ని అంతర్జాతీయ మీడియాలో తప్పుడు సమాచారం ప్రచారం జరుగుతోంది.' అని ప్రకటనలో పేర్కొన్నారు.

అందంలో దేవకన్యలా...

ట్రెండీ లుక్స్‌లో ఆకట్టుకుంటున్న రాశి...

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 8:
టాలీవుడ్ టాప్ హీరోయిన్స్ లో ఒకరైన రాశి ఖన్నా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయింది ఈ భామ. మొదటి సినిమాతోనే అందం, అభినయం పరంగా మంచి మార్కులు తెచ్చుకుంది. దాదాపు అందరి స్టార్ హీరోలకు జోడిగా నటించింది. సోషల్ మీడియాలో కూడా యాక్టీవ్ గా ఉంటుంది ఈ బ్యూటీ. తాజా ఫోటొలతో తన సౌందర్యం మొత్తం కలగలిపినట్టు ఆకట్టుకుంటుంది.

ఒంపు సొంపులు ఒలకబోస్తూ...

మేనక చెల్లెలిలా జబర్దస్త్ బ్యూటీ రీతూ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 8:
బుల్లి తెర బ్యూటీ రీతూ చౌదరి గురించి అందరికీ తెలిసే ఉంటుంది. యాంకర్‌గా కెరీర్ మొదలు పెట్టి.. సీరియల్స్‌లో తన నటనతో ఆకట్టుకున్న రీతూ. టీవీ సీరియల్స్ నుంచి జబర్ధస్త్ షో లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం జబర్దస్త్ షోలో రాణిస్తోంది గాయత్రి అలియాస్ రీతూ చౌదరి. లేడీ కమెడియన్‌గా సత్తా చాటుకుంటూ.. సోషల్ మీడియాలో తన అందంతో ఈ ముద్దుగుమ్మ కుర్రకారును ఆకట్టుకుంటోంది ఈ బ్యూటీ. తాజాగా రీతూ చౌదరి షేర్ చేసిన ఓ ఫొటో నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

చూసి మురవాలె.....

స్టైలిష్ ఫోటోషూట్స్‌తో మిల్కీ బ్యూటీ స్టిల్స్....

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 8:
ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చి 16 ఏళ్లు గడుస్తోన్న ఇప్పటికీ క్రేజీ ఆఫర్స్ దక్కించుకుంటూ దూసుకుపోతోంది అందాల తార తమన్నా. తెలుగు, హిందీ అనే తేడా లేకుండా ఏకంగా చేతిలో 5 సినిమాలతో ఫుల్ బిజీగా ఉందీ ఈ మిల్కీ బ్యూటీ. తాజా లేటెస్ట్ పిక్స్ వైరల్ అయితున్నాయి..

విక్రమ్ ఫ్యాన్స్ గెట్ రెడీ..

ధ్రువ నక్షత్రం కొత్త టీజర్‌క్షత్రం కొత్త టీజర్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 8:
స్టార్ హీరో చియాన్ విక్రమ్ వరుస సినిమాల్లో నటిస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న చిత్రాల్లో ఒకటి ధ్రువ నక్షత్రం. ఈ సిన్మాపై తాజాగా మరో అప్‌డేట్ బయటకు వచ్చింది. మేకర్స్ ధ్రువ నక్షత్రం కొత్త టీజర్ త్వరలోనే రానుంది. ఈ చిత్రాన్ని జులైలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. ఈ చిత్రంలో పెళ్లి చూపులు ఫేం రీతూవర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ఐశ్వర్యారాజేశ్, సిమ్రాన్, రాధికా ఇతర నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్టును ఒండ్రగ ఎంటర్‌టైన్‌మెంట్, కొండదువోం ఎంటర్‌టైన్‌మెంట్, ఎస్కేప్ ఆర్టిస్ట్ మోషన్స్ పిక్చర్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి యువ సంగీత దర్శకుడు హరీష్ జైరాజ్ సంగీతం అందిస్తున్నాడు.





అందాల ఆరబోతలో తగ్గేదెలా..

మలైకా అరోరా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 8:
సామాన్యంగా ఏజ్ పెరిగే కొద్దీ అందంలో మార్పులు వస్తుంటున్నాయి..ఏజ్ తాలూకా ఛాయలు ముఖంలో కనిపిస్తుంటాయి. కానీ బాలీవుడ్ హాట్ బ్యూటీ మలైకా అరోరా లో మాత్రం ఏజ్ పెరిగే కొద్దీ గ్లామర్ రెట్టింపు అవుతుంది. 50 కి చేరువ అవుతున్నప్పటికీ ..25 లా కనిపిస్తుంది. మలైకా నిరంతరం జిమ్ యోగా అంటూ తన అందాన్ని కాపాడుకునేందుకు ఎంతగా శ్రమిస్తుందో చెప్పాల్సిన పనే లేదు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి

చీర కట్టులో మెరిసిన కృతిసనన్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 8: బాలీవుడ్ ఇండస్ట్రీలో ఉన్న స్టార్ హీరోయిన్లలో కృతి సనన్ ఒకరు. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస చిత్రాలతో ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అమ్మడు. ప్రస్తుతం ఈ భామ ప్రభాస్ రాముడిగా, ఈమె సీతగా నటించిన ఆదిపురుష్ చిత్రం ప్రమోషన్స్ లో బిజీగా ఉంది. ఈ సినిమా కంటే ముందు కృతి సనన్.. మహేష్ బాబు నటించిన నేనొక్కడినే సినిమాతో తెలుగు తెరకు పరిచయం అయ్యింది.

అందం ముందు దేవకన్యయనా దిగదుడుపే..

వరుణ్, లావణ్య ఎంగేజ్మెంట్ ఫిక్స్....

ఇట్స్ అఫీషియల్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 8: మెగా ఇంట పెళ్లి సందడి మొదలుకాబోతున్నట్లు ఇటీవల వార్తలు వినిపించిన సంగతి తెలిసిందే. హీరో వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి చాలా కాలంగా ప్రేమలో ఉన్నారు. ఇక వీరి నిశ్చితార్థానికి డేట్ ఫిక్స్ చేశారని.. ఇరు కుటుంబ సభ్యులు, సన్నిహితుల సమక్షంలో వీరిద్దరి ఎంగేజ్మెంట్ జరగనుందని ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై అటు మెగా ఫ్యామిలీగానీ.. ఇటు లావణ్య కుటుంబం గానీ స్పందించలేదు. తాజాగా దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేశారు. మెగా టీమ్ సోషల్ మీడియా వేదికగా వీరి నిశ్చితార్థం డేట్ ను కన్ఫామ్ చేస్తూ ఓ పోస్టర్ రిలీజ్ చేసింది.

రేపు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ లోని వరుణ్ తేజ్ ఇంట్లో వీరిద్దరి నిశ్చితార్థం జరగనుంది. అత్యంత సన్నిహితులు, ఇరు కుటుంబ సభ్యుల సమక్షంలో వీరి ఎంగేజ్మెంట్ జరగనున్నట్లు సమాచారం. కాగా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు సైతం పూర్తైనట్లు తెలుస్తోంది. ఈ వేడుకలో మెగా హీరోలు అందరూ ఉండాలని అనుకుంటున్నారని.. అందుకే వారి డేట్స్ కు ఇబ్బంది కలగకుండా కన్వినెంట్ గా ఉండేలా ఈ రోజును చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇక త్వరలోనే పెళ్లి డేట్ ప్రకటించే అవకాశం ఉంది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838